క్లుప్తంగా

నేడు సాయుధ పోరాట వారోత్సవాల సభ

ఏన్కూరు/కొణిజర్ల: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించే ముగింపు సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏన్కూరు, కొణిజర్ల మండలకేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన సమావేశాల్లో వారు మాట్లాడారు. ఏన్కూరులో మండల కార్యదర్శి డి.నాగేశ్వరరావు, భూక్యా లక్ష్మ, కొణిజర్లలో జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ, నాయకులు కొప్పుల కృష్ణయ్య, చెరుకుమల్లి కుటుంబరావు ఉన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్సులు వితరణ

మధిర: మండలపరిధిలోని నిధానపురం పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 30 వేలు విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్సులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను, ఉత్తమ ఉపాధ్యాయులను హెచ్ఎం కొండపల్లి నారాయణదాసు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్వేష్ రెడ్డి, వైవీ పున్నారెడ్డి, అమరవారవాది నరసింహారెడ్డి, వట్టివేళ్ల సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరలోనే కాంగ్రెస్‌లోకి?

ముదిగొండ: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందినిని మంగళవారం పలువురు నాయకులు కలిశారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ యాదవ్, నాయకుడు వీరనారాయణ ఆధ్వర్యాన పలువురు కలవగా, త్వరలోనే కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది. వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కరివేద సుధాకర్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం మేడిశెట్టిపాలెం – గంగారం మధ్య సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఏపీలోని చింతలపూడి మండలం సీతానగరానికి చెందిన గేదే దుర్గాప్రసాద్ సత్తుపల్లి నుంచి బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా చింతలపూడి నుండి సత్తుపల్లి వైపు వస్తున్న మరో వాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ఘటనలో దుర్గాప్రసాద్‌కు తీవ్రగాయాలు కాగా 108 సిబ్బంది గొల్లమండల కృష్ణ, రాజులపాటి రాధాకృష్ణ వెళ్లి ఆయనకు ప్రాథమిక చికిత్స అనంతరం సత్తుపల్లి ఆస్పత్రికి తరలించారు. అలాగే, సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మాడుగుల సతీష్ ఆటోలో కాకర్లపల్లి నుంచి వెళ్తుండగా సత్తుపల్లి వైపు నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన సతీష్‌ను 108లో సత్తుపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వందశాతం ప్రత్యేక ఫలితం



తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది (ఫైల్)


కంపోస్ట్ ఎరువు తయారీ

సత్తుపల్లి మున్సిపల్‌లో పారిశుద్ధ్యం మెరుగు

- వందరోజుల ప్రణాళికలో భాగంగా డ్రెయినేజీల్లో చెత్త తొలగింపు
- తడి, పొడి చెత్తపై మహిళలకు అవగాహన

సత్తుపల్లిటౌన్: మున్సిపాలిటీల్లో పరిశుభ్రతే లక్ష్యంగా చేపట్టిన వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక ముగిసింది. జూన్ 2వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించటంతో సత్తుపల్లి మున్సిపల్ పరిధి పలు వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగుపడింది. 'ఒక మార్పు అభివృద్ధికి మలుపు' నినాదంతో అధికారులు ప్రణాళికను అమలు చేశారు. పట్టణంలోని 23 వార్డుల్లోనూ ఇంటింటా చెత్త సేకరణకు 14 ట్రాక్టర్లు, మూడు స్వచ్ఛ ఆటోలు, ఒక డంపర్‌ప్లేసర్, 70 మంది పారిశుద్ధ్య కార్మికులు, మరో 40 మంది ప్రత్యేక శానిటేషన్ సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

పచ్చదనం పెంపు కోసం..

పట్టణంలోని పచ్చదనం పెంపుకోసం ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే 39.89 వేల మొక్కలను అవెన్యూ ప్లాంటేషన్, సెంట్రల్ డివైడర్, తామర చెరువు, వేశ్యకాంతల చెరువు, కాకర్లపల్లిరోడ్, ప్రధాన రహదారికి ఇరువైపుల పలురకాల మొక్కలు నాటారు. వీటి సంరక్షణకు మొక్కల చుట్టూ ముళ్లకంచెతో రక్షణ ఏర్పాటు చేశారు. ట్రీగార్డులను పశువుల కొమ్ములతో తొలగిస్తుండటంతో ఈ చర్యలు చేపట్టారు.


మొక్కలకు కంపతో రక్షణ

ప్రణాళికలో చేపట్టిన పనులు

- ➡ మున్సిపాల్టీలోని ప్రధాన తాగునీటి ట్యాంకులను 15 రోజులకోసారి శుభ్రం చేయటంతోపాటు క్లోరినేషన్ టెస్టింగ్ నిర్వహించటం.
- ➡ 70 మందితో ఏడు అర్బన్‌పూర్ ఉమెన్ గ్రూపులు ఏర్పాటు.
- ➡ 238 ట్రేడ్ లైసెన్సులు మంజూరు చేసి రూ.4.99 లక్షల ఆదాయం సేకరణ
- ➡ 596 తాగునీటి పంపులు డిజిటలైజేషన్.
- ➡ 124 కిలోమీటర్ల మేరా సల్లేజ్ డ్రెయినేజీల్లో పూడిక తొలగింపు.
- ➡ ప్రధాన వరద కాలువల్లో 8.5 కిలోమీటర్ల మేర జేసీబీలతో వ్యర్థాల తొలగింపు.
- ➡ దోమల నియంత్రణకు నిల్వ నీటి ప్రాంతాల్లో 152 ఆయిల్‌బాల్స్ వేయటం.
- ➡ డంపింగ్‌యార్డ్‌లో తడి, పొడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ చేపట్టడం.
- ➡ మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌజులు, రైన్‌కోట్లు పంపిణీ. ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు చేయించటం.
- ➡ పట్టణంలోని 85 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు బ్యాంకు లింకేజీ మంజూరు.

పక్కాగా అమలు చేశాం..



మున్సిపాలిటీలో వంద రోజుల ప్రత్యేక ప్రణాళికను పక్కాగా అమలు చేశాం. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సహకారంతో రూ.10 లక్షల నిధులతో ఈ ప్రణాళికకు నిధులు కేటాయించి పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టాం. స్వచ్ఛతపై మహిళలను భాగస్వాములను చేసేందుకు మెప్మా సిబ్బందితో అవగాహన కల్పించాం.

– కె.నర్సింహా, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వర్కర్లు

సత్తుపల్లి: తెలంగాణలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న సమ్మెలో ఐదోరోజైన మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ... జీఓ 527 ప్రకారం కేటగింగ్ విధానం అమలు చేసి ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం రూ.12 వేల నుంచి రూ.9,200లకు తగ్గించారని, తక్షణమే ఆ జీఓను రద్దు చేసి జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారత్నం, లక్ష్మీదేవి, పార్వతి, సత్యావతి, లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ, పద్మ, జమలమ్మ, సునీత, వెంకటేశ్వరరావు ఉన్నారు.

విధుల్లోకి జీపీఓలు..

మధిర: మండలానికి మొత్తం 16 మంది గ్రామ పాలనా అధికారులు (జీపీవోలు) కేటాయించిన వారిలో 13 మంది మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాళ్లబండి రాంబాబును మర్యాదపూర్వంగా కలిశారు.

తల్లాడ: మండలానికి ఎనిమిది మంది గ్రామ పరిపాలనాధికారులు ఇప్పటి వరకు విధుల్లో చేరారని, ఇంకా నలుగురు చేరాల్సి ఉందని తహసీల్దార్ వి.సురేష్‌కుమార్ తెలిపారు.

కల్లూరురూరల్: మండలానికి 16 మంది జీపీఓలను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పది మంది జీపీఓలు తహసీల్దార్ పులి సాంబశివుడికు నియామక పత్రాలు అందించి విధుల్లో చేరారు. తెలగవరం, తాళ్లూరు, ముచ్చవరం, కల్లూరు-1, కల్లూరు-2 రెవెన్యూ క్లస్టర్లకు జీపీఓలు చేరాల్సి ఉందన్నారు.

నివాళి..


నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తల్లాడ: కేఎస్ఎం విద్యా సంస్థల వ్యవస్థాపకులు కోటగిరి రంగారావు వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాతా భాస్కర్‌రావు, కేఎస్ఎం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

'ఏఐ'పై శిక్షణ


ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

కారేపల్లి: మండల పరిధిలోని గేటుకారేపల్లి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం టి.వెంకటరమణ ఆధ్వర్యంలో ఏటీడీఓ ఖమ్మం సత్యవతి, ఓఎస్‌డీ రాములు మెంటర్‌గా వ్యవహరించి, కృత్రిమ మేధపై అవగహన కల్పించారు. ఎస్‌సీఆర్‌పీ బి.బాలా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల నమోదు

ఏన్కూరు: పంటల నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని ఏఓ ఎ.నరసింహారావు అన్నారు. మంగళవారం ఏన్కూరులో నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు పత్తిలో సస్యరక్షణ చర్యలపై సూచనలు చేశారు. ఏఈఓ భాగ్యలహరి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న శివాజీ

బోనకల్: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సోషల్ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జి శివాజీ అన్నారు. మండల పరిధిలోని జానికీపురం గ్రామంలో సోషల్ మీడియా బూత్ కో ఆర్డినేటర్లు, గ్రామశాఖ అధ్యక్షుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో మీడియా కంటే కూడా ఎక్కువగా ప్రజలకు సోషల్ మీడియా చేరువలో ఉందన్నారు. పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు, ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామశాఖ అధ్యక్షులు, బూత్ కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

మధిర: నైజాం నిరంకుశపాలన అంతం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయా దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు వాసిరెడ్డి వెంకటపతి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, ఏనుగు గాంధీ, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎంఏ రహీం, పెరుమాళ్లపల్లి ప్రకాష్‌రావు, మంగళగిరి రామానుజం, పంగా శేషగిరిరావు, కొండూరు నాగేశ్వరరావు, జిల్లా బ్రహ్మం, పరుచూరి రాము, అన్నవరపు సత్యనారాయణ, ఊట్ల రామకృష్ణ పాల్గొన్నారు.

బోనకల్: భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల పరిధిలోని ఆళ్లపాడులో బుంగ వీరయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కార్యదర్శి బెజవాడ నరేష్, బుంగ నర్సింహా, వెంకన్న, గోపి, మండడపు మాలేశ్వరరావు ఉన్నారు.

సంక్షిప్తంగా..

నిధులు విడుదల చేయాలి

చింతకాని: మండలంలోని పలు పాఠశాలల్లో పూర్తయిన పనులకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీనివాసరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ జానిమియాకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ప్రీతమ్, కోశాధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గీతా మందిరంలో 'కృష్ణాష్టమి'


వేడుకల్లో పాల్గొన్న అర్చకులు, భక్తులు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని గీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారథి స్వామివారి ఆలయంలో వైష్ణవ సాంప్రదాయంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రవచన కర్త శ్రీమాన్ రామకృష్ణమాచార్య, రాంబాబు, చైతన్య, భక్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

తల్లాడ: మండలకేంద్రానికి చెందిన మాదారపు సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి నాయీబ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఖమ్మ నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు మంగళవారం రూ.3వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాసరావు, సైదుబాబు, గౌస్‌బాబు, నవీన్, ఎం.వెంకటేశ్వరరావు, పెద్దబ్బాయి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ గ్రామ అధ్యక్షుల ఎన్నిక

బోనకల్: మండల పరిధిలోని రాపల్లి, సీతానగరం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ గ్రామ అధ్యక్షుల ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో బీసీలకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో బీసీ సెల్ గ్రామ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సత్తుపల్లిరూరల్: ఈ నెల 20న ఖమ్మంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం కార్పొరేట్ బిజి క్లెమెంట్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి మున్సిపల్ వర్కర్ల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తడికమళ్ల యోబు, నాయకులు బుర్రి ఉపేందర్, తాటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కల్లూరు: ఇందిరా క్రాంతి పథం వీఓఏల సంఘం (ఏటీయూసీ అనుబంధం) మండల నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా వేము నాగమణి, కార్యదర్శిగా కోసూరు నీలవేణి, ఉపాధ్యక్షులుగా డి.మల్లిక, కోశాధికారిగా వెంకట్రావమ్మ, నిర్వహణ అధికారిగా మాధవి, గౌరవాధ్యక్షులుగా రాంబాబు, గౌరవ సలహాదారుగా దామాల దయాకర్‌రావులను ఎన్నుకున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సత్తుపల్లి: ఓజోన్ పొర క్షీణతకు కారణమయ్యే పదార్థాలను తగ్గించి పర్యావరణ పరిరక్షణకు అందరు బాధ్యత వహించాలని సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి అన్నారు. కళాశాలలో మంగళవారం ప్రపంచ ఓజోన్ డే నిర్వహించారు. విద్యార్థులతో మొక్కలు నాటించి ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు మహేష్, పీర్ సాహెబ్, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, పూర్ణచంద్రరావు, మాధవి, పద్మారాణి పాల్గొన్నారు.

ఐదునెలలుగా అందని వేతనాలు

సత్తుపల్లిటౌన్: ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి ఐదు నెలలుగా వేతనాలు అందటం లేదని మంగళవారం సత్తుపల్లి ఏరియా ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ఎ.రమేష్, ఆర్.మాధురి, సాంబశివరావు, అశోక్, నారాయణ, స్వరూప, త్రివేణి, నాగయ్య ఉన్నారు.

పెన్షనర్లకు అండగా నిలుస్తాం..

సత్తుపల్లిరూరల్: పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సంఘం యూనిట్ అధ్యక్షులు కేశవరెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లిలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం బాధ్యులు ప్రకాశరావు, నర్సయ, కృష్ణయ, బి.మధుసూదన్‌రాజు, సాంబశివరెడ్డి, దాసు, చెంచిరెడ్డి, యోహాన్ ఉన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న వెంకటనారాయణ

వైరారూరల్: డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటనారాయణ ఆదేశించారు. వైరాలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ సక్రియ, వైద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటి సర్వే నిర్వహించి డెంగీ, మలేరియా సోకిన వారిని గుర్తించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పల్లెల్లో ఫాంగింగ్, బ్లీచింగ్ వంటి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టి సీజనల్ వ్యాధుల నివారణకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి శ్రీహర్ష, శాస్త్రి తదితరులు ఉన్నారు.

మధిరలో ఇసుక బజార్ ఏర్పాటు


బజార్‌ను ప్రారంభించిన దృశ్యం

మధిర: ఇందిరమ్మ ఇళ్ల కోసం అవసరమైన ఇసుక అందించేందుకు స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన ఇసుకబజారును మంగళవారం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం శరవేగంగా ముందుకు సాగుతోందన్నారు. లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుకను అందించేందుకు ఇసుక బజార్లు ఏర్పాటు చేసిందని, టన్ను ఇసుకను రూ.1,100లకే అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, నిడమానూరి వంశీ, తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, నాయకులు కోనా నరసింహారావు, బుచ్చి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న కమల్‌రాజ్

చింతకాని: రైతులకు యూరియాను సరఫరా చేయుటలో ప్రభుత్వం విఫలమైందని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ విమర్శించారు. మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనపై రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. సమస్యలపై దృష్టి సారించకుండా అక్రమ కేసులను బనాయించి, బెదిరించి బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు గురిజాల హనుమంతురావు, మంకెన రమేష్, కన్నెబోయిన కుటుంబరావు, పానుగోటి రత్నాకర్, పిన్నెల్లి శ్రీనివాస్, చాట్ల సురేష్, భగవాన్, వంకాయలపాటి సత్యనారాయణ, వేముల నర్సయ్య, షేక్ షిలార్ సాహెబ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై కేసులు ఎత్తివేయాలి


వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

కల్లూరు: ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు.

ఉచిత వైద్యశిబిరం

మధిర: ఖమ్మంపాడు దళిత కాలనీలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దెందుకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, లంకా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండలపరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ రేచల్‌రాణి, ఏఎన్ఎం సంధ్య, ఆశ కార్యకర్తలు సఫియా, లక్ష్మీ, ఈశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని అష్టగుర్తి గ్రామంలో గ్రేస్ జనరల్ మల్టీస్పెషాలిటీ తనికెళ్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఇటుకల మురళి, వైద్యులు ఉన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

తల్లాడ: ఈ నెల 19న హైదరాబాద్ నర్సింగ్ వర్కింగ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫొటో ట్రెండ్ ఎక్స్‌పో పోస్టర్ల మండలకేంద్రంలో మంగళవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో ఎస్సై బి.వెంకటేశ్ ఆవిష్కరించారు. రామకృష్ణ, చిట్టెం రామారావు, నారాయణరావు, నరేష్, ఎస్‌కె.ఆసీఫ్, కరుణాకర్‌రెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని ధర్నా


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామంలో 190 సర్వేనంబర్ భూమి సమస్యను అధికారులు పరిష్కరించాలని మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్ ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండలకార్యదర్శి ప్రభాకర్‌రావు, కోటేశ్వరరావు, జోగయ్య, హనుమంతరావు, వెంకటరామయ్య, సగ్గుర్తి సంజీవరావు, షేక్ లాల, బసవయ్య, నాగేశ్వరరావు, శ్రీను, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాములు, ఆంజనేయులు ఉన్నారు.

సన్మానం

కారేపల్లి: మండల పరిధిలోని మాణిక్యారం జెడ్పీ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కోవెల లక్ష్మీనరసింహాచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు రావటంతో మంగళవారం సన్మానించారు. హెచ్ఎం కిషన్, ఉపాధ్యాయులు ఈర్యా, నరసింహా, అప్పారావు, గురుమూర్తి, కృష్ణారావు ఉన్నారు.

'అంగన్‌వాడీ'లకు శిక్షణ..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 'పోషణ్ బీ–పడాయి బీ' కార్యక్రమం అమలుపై అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. సీడీపీఓ మెహరున్నీసా మాట్లాడగా సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, సుజాత, రమాదేవి, రజిని, కమల, గంగాజలం, వసంతరాణి, పోషణ్ అభియాన్ కో–ఆర్డినేటర్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఏన్కూరు: ఐసీడీఎస్ కల్లూరు రూరల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజు శిక్షణలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు రిజిస్ట్రేషన్ చేసే విధానం, సర్టిఫికెట్ డౌన్‌లోడ్ చేసుకోవడం తదితర విషయాలను నేర్పించారు.

ముదిగొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ కమలప్రియ, ఏసీడీపీఓ జీపశారదశాంతి, నోడల్ ఆఫీసర్, సూపర్‌వైజర్‌లు ఉమారాణి, షాకీరా, రాజకుమారి, పద్మ, కళాశాల ప్రిన్సిపల్ మహేష్‌బాబు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


సత్తుపల్లిటౌన్: శిక్షణలో మాట్లాడుతున్న సీడీపీఓ మెహరున్నీసా


ఏన్కూరు: సమావేశంలో పాల్గొన్న అంగన్‌వాడీలు


ముదిగొండలో..